
# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర కీలకం





**ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట**
**సమావేశాల్లో సతులకు బదులు పతులు హాజరు కావద్దు..**
**కార్యాలయాలకు సతులకు బదులు పతులు వెళ్లవద్దు**
**భార్యల పదవుల్లో భర్తల పెత్తనం వద్దు**
**త్రాగునీటి ఎద్దడి నివారణకు సిద్ధం కావాలి..**
**ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి.27, తరంగాలు:**గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లదే కీలక పాత్ర అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురలీనాయక్ అన్నారు.శుక్రవారం నాడు కేసముద్రం పట్టణ కేంద్రంలోని రైతు వేదిక మండలస్థాయి అధికారులతో సమీక్ష, నూతన సర్పంచుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురలీ నాయక్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశాలకు సతులకు పతులు రావద్దని, ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్లు తప్పనిసరిగా విధివిధానా లపై అవగాహన పెంపొందించుకోవాలని, గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని గ్రామాల్లో పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.గత రెండేళ్ల పాలనలో స్పెషలాఫీసర్ల పరిపాలనలో కొం తమంది కార్యదర్శుల పై ఆరోపణలు ఉన్నాయని, తప్ప నిసరిగా ఆ స్పెషలాఫీసర్ల పరిపాలనలో చేసిన పని కి మాత్రమే డబ్బులు డ్రా చేయాలని,ముఖ్యంగా మహిళ సర్పంచ్లు తప్పనిసరిగా అవగాహన పెంచుకొని గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని, భార్యలు సర్పంచ్ లుగా ఉండి భర్తలు పెత్తనాలు చేయవద్దని,మండల స్థాయి అధికారుల వద్దకు తప్పనిసరిగా మహిళా సర్పంచులు భర్తల ను తీసుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు రావాలని అలాంటివారికి మాత్రమే పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న కార్యదర్శులు సర్పంచులు సమన్వయం తో సమస్యలపరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

## పెండింగ్ ఉన్నఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన ప్రారంభించాలి..

మండలంలోని మొదటి విడతలో మంజూరైన ఇందిర మైండ్లు పెండింగ్లో ఉన్నవి త్రతీగతిన వచ్చేనెల నాటికి ప్రారంభించాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై పురోగతిపై గ్రామాల వారిగా సమీక్షించారు. ఆయా గ్రామాల్లో నేటికీ మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభం గానీ గ్రామాల వారీగా సర్పంచి కార్యదర్శి,ఏఈ సమీక్షంలో సుదీర్ఘంగా సమీక్షించారు. రెండు మూడు రోజుల్లో తప్పనిసరిగా మండలంలో మొదలుకాని 52 ఇండ్లను పనులు ప్రారంభించాలని ఆదేశించారు .ఈ సమావేశానికి ముందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 49 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం తహసిల్దార్ వివేక్, ఇనుగుర్తి తహసిల్దార్ శ్రీనివాసులు, కేసముద్రం ఎంపీడీవో క్రాంతి, ఇనుగుర్తి ఎంపీడీవో పార్ధసారథి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునిత - వెంకన్న,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ , మండల స్థాయి అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 27,(తరంగాలు ):** మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య, ఉపసర్పంచ్ మర్రి సుధీర్ రెడ్డి, ప్రారంభించినారు. ఉప్పుగల్ పశువైద్య ధికారి డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.దూడ పుట్టగానే జున్ను పాలు త్రాగించాలని దీనితో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అని తెలిపినారు.శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు ఉప్పుగల్ పశు వైద్యాధికారి కాకుమాను శ్రీనాథ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 48పశువులు రాగా 12 ఎదుకు రాని 18 దూడలకు నట్టల నివారణ మందులు 4గెదేలకు కృత్రిమ గర్భధారణ 11గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినారు శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంపటి.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు నామోజు రమణాచారి, న్యాయం భిక్షపతి, జక్కుల రాజేష్,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇల్లు కు భూమి పూజ నిర్వహించిన సర్పంచ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి27,( తరంగాలు):** ఇందిరానగర్ పంచాయితీ లోని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సర్పంచ్ పాయం లలిత,ఉపసర్పంచ్ బెల్లంకొండ ఆదిత్య, వార్డ్ మెంబర్లు ఊకే చుక్కమ్మ,బురక రాకేష్,బి.ఎన్. సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భార్గవ్ ప్రజలు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపల్ డి.ఈకి వినతి పత్రం అందజేసిన 22వ వార్డు కౌన్సిలర్




**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి27,( తరంగాలు ):** ఇల్లందు పట్టణ 22 వార్డ్, 24 ఏరియా లోని వాటర్ ట్యాంక్ లీకేజ్ కారణంగా ఆ వాటర్ ట్యాంకు పక్కన ఉన్నటువంటి కె.లక్ష్మీ ఇల్లు పూర్తిగా కూలే పరిస్థితికి వచ్చిందని. వాటర్ ట్యాంక్ లీకేజీ కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివకుమార్ మున్సిపల్ డి.ఈ మురళి కి వినతి పత్రం అందజేశామని తెలిపారు.

# తప్పుడు సమాచారం ఇచ్చి చేతులు దులుపుకున్న తహసీల్దార్

**ఖమ్మంరూరల్ అధికారుల తీరుతో దరఖాస్తుదారుల ఇబ్బందులు**
**దరఖాస్తు వచ్చింది..రిప్లై ఇచ్చాం.. అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన.**

**పాలేరు ఆర్సీ, ఫిబ్రవరి 27 (తరంగాలు)** ఖమ్మంరూరల్ మండల తహసీల్దార్ సమాచార హక్కు చట్టం అమలును తుంగలో తొక్కుతున్నట్లు ఓ దరఖాస్తుదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పూర్తి వివరాలు...ఖమ్మంరూరల్ మండలం, తల్లంపాడు గ్రామానికి సంబంధించిన ఓ సర్వేనంబర్ ను ఎప్పుడు ఫ్లాట్లు చేసింది తెలిపి, ఆ సర్వే నంబర్లోని భూమి ఎంత స్థలాలకోసం వినియోగించారో, ఆ ఫ్లాట్లు ఎవరెవరికి ఏ నంబర్ ఫ్లాటు కేటాయించారో తెలియజేసి అందుకు సంబంధించిన పటం(మ్యాపు) నకళ్లు ధ్రువపరిచి అందించాలని, అలాగే ఆ ఫ్లాట్లలో రోడ్లు, ఫ్లాట్ల వైశాల్యం సీరియల్ ప్రకారం నకళు అందజేయాలని అదేగ్రామానికి చెందిన జే వెంకటేశ్వర్లు గతనెల 23న తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకున్నాడు. సంబంధిత కార్యాలయం నుంచి అందిన సమాచారంమాత్రం పహాణీ నకళ్లు అందించి చట్టాన్ని అభాసుపాలు చేశారు. ఈ విషయం సదరు దరఖాస్తు దారుడు తనను ఖమ్మంరూరల్ తహసీల్దార్ గత ముప్పైరోజులుగా తన దరఖాస్తు పరిశీలన చేయకుండా, తూతూ మంత్రంగా దరఖాస్తు వచ్చింది, రిప్లై ఇచ్చాం అన్నట్లు వ్యవహరించి అడిగిన సమాచారం ఇవ్వకుండా సంబంధం లేని పహాణీల నకళ్లను పోస్టుద్వారా పంపించి సామాన్యుని ఆయుధంగా చెప్పబడుతున్న సమాచార హక్కు చట్టాన్ని అవమాన పరిచేలా వ్యవహరించడంపట్ల సదరు వ్యక్తి సమాచార హక్కు కమిషన్, లోకాయుక్త వంటి న్యాయసహాయ సంస్థలను ఆశ్రయించనున్నట్లు వాపోతున్నాడు.




# బాలబాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చెయ్యాలి

**విద్యార్థుల డ్రాప్ అవుట్స్ ను తగ్గించాలి.**
**ఎమ్మెల్యే మురళి నాయక్ వినతిపత్రం అందజేత..**



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఫిబ్రవరి.27,తరంగాలు:**కేసముద్రం మండల కేంద్రంలో బిసి పోస్ట్ మెట్రిక్ బాల బాలికల హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ హబ్ గా నిర్మాణం అవుతున్న కేసముద్రం పట్టణ కేంద్రంలో బాల బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ నిర్మాణం చేపట్టడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక భారం అడ్డు రాకుండా ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందనీ, అలాగే విద్యార్థుల డ్రాప్ అవుట్స్ సంఖ్య కూడా తగ్గుతుందని వరన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్య హాస్టల్స్ నిర్మాణం వెంటనే చేపట్టాలని వారు ఎమ్మెల్యే మురళి నాయక్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ నాయకులు రాజు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులపై ప్రత్యేక శ్రద్ధ

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి.27, తరంగాలు:**జిల్లాలో రెండు సంవత్సరాలుగా భారీ అతి భారీ వర్షాలతో మత్స్య కార్మికులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారి దృష్టికి తీసుకుపోగా ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వము నుండి వచ్చే నిధులను మత్స్యకారులకు అందే విధంగా ప్రయత్నిస్తారని హామీ ఇచ్చారు. జిల్లాలో 206 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 170 వరకు సహకార సంఘాల లను మత్స్యకారులు అతి భారీ వర్షాల వలన తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయిన దానిని కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వారిని కలిసి అభినందనలు తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా జిల్లాలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారి దృష్టికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ వారి తీసుకు వెళ్ళటం జరిగినది . దానికి వారు సానుకూలంగా స్పందించారు . జిల్లాలో 1,46,000 మత్స్యకార కుటుంబాలు ఉండగా 13 వేలకు పైగా సభ్యత్వాలు ఉండి 171 మత్స్య పారిశ్రామిక సహకార సంఘలు తీవ్రంగా తీసుకురావడం జరిగింది.



వాస్తవంగా 2024-25 లో 20 కోట్ల వరకు నష్టపోగ 2025 సెప్టెంబర్ లో వర్షాలకు 36 కోట్ల రూపాయలు నష్టం జరిగినదని దీనిని డైరెక్టర్ మత్స్యశాఖ గారిని కోరగా కలెక్టర్ గారి ద్వారా ఆదుకునే ప్రయత్నం చేస్తా అని అన్నారు . కలెక్టర్ ను కలిసిన వారిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉద్యోగుల విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి నాగనబోయిన బాలాజీ ముదిరాజ్ ,తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పెద్ది సైదులు ముదిరాజ్ , బాలు నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు నాయక్, పెద్ది ఓం వంశీ కృష్ణ,కందుకూరు రవి , వల్లభనేని యాదగిరి రావు పాల్గొన్నారు.